# ద్రావిడ విశ్వవిద్యాలయంలో డిప్లొమా ఇన్ యోగా కోర్సు ప్రారంభం

05.02.2021

ద్రావిడ విశ్వవిద్యాలయం సిడిఎల్‌పి విభాగం ఆధ్వర్యంలో డిప్లొమా ఇన్ యోగా కోర్సును వర్సిటీ వైస్–ఛాన్సలర్ ఆచార్య తుమ్మల రామకృష్ణ ప్రారంభించారు. శుక్రవారం వర్సిటీ ఎమెనో భవనంలో డిప్లొమా ఇన్ యోగా కోర్సును సిడిఎల్‌పి విభాగాధిపతి, పీఠాధిపతి ఆచార్య ఎన్.సుశీల ఆధ్వర్యంలో ప్రారంభోత్సవ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్–ఛాన్సలర్ ఆచార్య తుమ్మల రామకృష్ణ గారు మాట్లాడుతూ... మనిషికి అన్నిటికంటే ఆరోగ్యమే ముఖ్యమని, దానిని కాపాడుకోవాలంటే యోగాసనాలను క్రమం తప్పకుండా సాధన చెయ్యాలన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యము అన్న పెద్దల సూక్తిని మరువకుండా ప్రతి విద్యార్థి, అధ్యాపకులు సమాజంలో ప్రతి ఒక్కరూ యోగా సాధన చెయ్యాలన్నారు. ద్రావిడ విశ్వవిద్యాలయంలో 2015 సంవత్సరం నుండిఈ కోర్సు మనుగడలో వుందన్నారు. 2020–21 విద్యా సంవత్సరంలో 36 మంది విద్యార్థులతో సిడిఎల్‌పి విభాగం వారు డిప్లొమా ఇన్ యోగా కోర్సును ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రముఖ యోగా నిపుణులైన శ్రీ రాందేవ్ బాబా గారి స్ఫూర్తితో మన సమాజం ముందుకెళ్ళాలన్నారు.

సిడిఎల్‌పి పీఠాధిపతి ఆచార్య ఎన్.సుశీల మాట్లాడుతూ... యోగా తరగతులను సిడిఎల్‌పి విభాగం ఆధ్వర్యంలో ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఈ ఏడు 36 మంది విద్యార్థులు యోగా కోర్సులో చేరడం జరిగిందని, వచ్చే సంవత్సరానికి ఈ సంఖ్యను రెట్టింపు చేస్తామన్నారు. ఈ విద్యా సంవత్సరం సిడిఎల్‌పిలో పి.జి కోర్సులో విద్యార్థుల సంఖ్య కూడా గణనీయంగా పెరిగిందన్నారు. అదేవిధంగా వర్సిటీలోని బోధన, బోధనేతర సిబ్బందికి సైతం సాయంత్రం 5 గంటలపైన యోగా శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని, ఆసక్తి గల వారు శిక్షణ పొందవచ్చని తెలిపారు. అనంతరం యోగాచార్య డా.సి.గోపీనాథ్ కొన్ని యోగాసనాలను ప్రదర్శించారు.

ఈ కార్యక్రమంలో వర్సిటీ డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య డి.శ్రీనివాస్ కుమార్, సిడిఎల్‌పి విభాగాధిపతి ఆచార్య ఎన్.సుశీల, బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

**– డా.పి.మురళీకృష్ణారెడ్డి, పిఆర్ఓ, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం**




INAUGURATION
DRAVIDIAN UNIVERSI
Srinivasavanam, Kuppam - 517 426, (A.P.)
Y
O
G
A
Department of Comparative Dravidian Literature and Philosophy
Cordially invites you to the inauguration of
DIPLOMA IN YOGA COURSE
On 05-02-2021at 11.00AM Venue: M.B. Emeneau House, Dravidian University.
Chief Guest
PROF. T.RAMAKRISHNA
Hon'ble Vice - Chancellor
Guest of Honour
PROF .G.L. NARAYANAPPA
Registrar I/C
Special Invitee
PROF. D. SRINI
Dean of Aca


INAUGURATION
DRAVIDIAN UNIVERSITY
Srinivasavanam, Kuppam - 517 426, (A.P.)
Department of Comparative Dravidian Literature and Philosophy
Cordially invites you to the inauguration of
DIPLOMA IN YOGA COURSE

